బెల్లం పానకాన్ని ధ్వంసం చేస్తున్న పోలీసులు

గుడుంబా అమ్మితే కఠిన చర్యలు

గార్ల, అక్టోబర్ 30: మండలంలో నిషేధిత గుడుంబా అమ్మినా, తయారు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గార్ల బయ్యారం సీఐ కే బాబురావు, ఎస్సై వెంకన్న పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని అంజనాపురం గ్రామంలో గుడుంబాను తయారు చేస్తున్న కొందరి ఇండ్లపై పోలీసులు దాడులు నిర్వహించారు. 15 లీటర్ల గుడుంబా, 500 లీటర్ల బెల్లం పానకాన్ని గుర్తించి ధ్వంసం చేశారు. అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేవిధంగా ప్రజలు, నాయకులు సహకరించాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శ్రీనివాస్, రామస్వామి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఐఎఫ్‌టీయూ ఫ్లెక్సీతో కార్మికులు

కార్మికుల సమస్యలపై పోరాడుతాం

మహబూబాబాద్, అక్టోబర్ 30: కార్మికుల సమస్యలపై నిత్యం పోరాడుతామని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పర్వత కోటేశ్, హలావత్ లింగ్యా అన్నారు. సోమవారం తెలంగాణ ప్రగతిశీల హమాలీ వర్కర్స్ ఫెడరేషన్(ఐఎఫ్‌టీయూ)లో 25 మంది కార్మికులు జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల సమక్షంలో మేస్త్రీ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఐఎఫ్‌టీయూలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అసంఘటిత రంగంలోని కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, 55 ఏళ్లు నిండిన కార్మికుడికి రూ.6వేల పెన్షన్ అందించాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ జబ్బార్, జయశంకర్, బాబు, సంజీవరావు, నాగరాజు, గోపి, శ్రీనివాస్, రామకృష్ణ, విశ్లేశ్, గణపతి, వినోద్, అశోక్, రాంబాబు, నరేశ్ పాల్గొన్నారు.

శ్రీహరికి సయ్యద్ హుస్సేన్‌పల్లె సంపూర్ణ మద్దతు



కడియం శ్రీహరితో శ్రీధర్‌రావు, నాయకులు

చిల్పూరు,అక్టోబర్ 30 : బీఆర్ఎస్ స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరిని భారీ మోజార్టీతో గెలిపిస్తామని సయ్యద్ హుస్సేన్ పల్లె గ్రామం నాయకులు అన్నారు. సోమవారం హనుమకొండలో కడియం శ్రీహరిని క్లస్టర్ 4ఇన్‌చార్జి ఆధ్వర్యంలో సయ్యద్ హుస్సేన్‌పల్లె గ్రామస్తులు కడియంను కలిసి మద్దతు తెలిపారు. ఆయన విజయం కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కుంచాల రాజు, నర్రింగల రాములు, బాష బోయిన రాజు, ముక్కెర అశోక్, రఘుపతి, గొడుగు యాదగిరి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలి

- 'ములుగు'పై గులాబీ జెండా ఎగరాలి
- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సూరయ్య

గంగారం, అక్టోబర్ 30: ములుగు నియోజకవర్గంపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఇర్ప సూరయ్య అన్నారు. మండలంలోని మర్రిగూడెం గ్రామానికి చెందిన 30 కాంగ్రెస్ కుటుంబాలు పార్టీ గ్రామ కమిటీ నాయకుడు సువర్ణపాక కన్నయ్య ఆధ్వర్యంలో సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మండల అధ్యక్షుడు సూరయ్య కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆర్షితులై బీఆర్ఎస్‌లో చేరినట్లు పేర్కొన్నారు. అనంతరం సూరయ్య మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, గిరిజన ఆదివాసీ ముద్దుబిడ్డ బడే నాగజ్యోతిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, నాగజ్యోతిని గెలిపించి సీఎం కేసీఆర్‌కు బహుమతిగా ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ మండల సీనియర్ నాయకుడు ఈసం సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి వెంకన్న, సోషల్ మీడియా కోఆర్డినేటర్ జనగం రవి, మాదారపు యాకయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

మర్రిగూడెంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సూరయ్య

ఈవీఎం, వీవీప్యాట్‌ల నిర్వహణపై
సమగ్ర అవగాహన పొందాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కే శశాంక

మహబూబాబాద్, అక్టోబర్ 30: ఈవీఎం, వీవీప్యాట్‌ల నిర్వహణపై సెక్టోరియల్ అధికారులు సమగ్ర అవగాహన పొందాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కే శశాంక ఆదేశించారు. సోమవారం ఐడీవోసీలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఈవీఎం, వీవీప్యాట్‌ల నిర్వహణపై అదనపు కలెక్టర్ డేవిడ్‌తో కలిసి సెక్టోరియల్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. డోర్నకల్ నియోజకవర్గంలో 161 లోకేషన్‌లలో 256 పోలింగ్ కేంద్రాలు, మహబూబాబాద్ నియోజకవర్గంలో 187 లోకేషన్‌లలో 283 పోలింగ్ కేంద్రాలున్నట్లు తెలిపారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 7 నుంచి సాయత్రం 5 గంటల వరకు పోలింగ్ ఉన్నందున ఉదయం 5.30 నుంచి 7 గంటల వరకు పోల్‌పై మాక్ టెస్టు శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో తాగునీరు, మరుగుదొడ్లు, ఇతర సౌకర్యాలు తప్పనిసరిగా కల్పిస్తామన్నారు. అదనపు సామాగ్రి ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. బ్యాలెట్ యూనిట్, వీవీప్యాట్‌లపై ప్రజాప్రతినిధులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. సెక్టోరియల్ అధికారుల పరిధిలో 6 నుంచి 7 వరకు పోలింగ్ కేంద్రాలు ఉంటాయని, సమర్థవంతంగా పోలింగ్ ప్రక్రియ నిర్వహించేందుకు అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ నిర్వహణ జరుగుతుందని, అదే విధంగా కేంద్రం బయట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలన్నారు. అనంతరం శిక్షణ అధికారులతో స్వయంగా సెక్టోరియల్ అధికారులకు ఈవీఎం హిమిషన్, వీవీప్యాట్‌లపై తర్ఫీదు ఇస్తారని చెప్పారు. శిక్షణ కార్యక్రమంలో రిటర్నింగ్, సెక్టోరియల్ అధికారులు పాల్గొన్నారు.

'రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్'కు జిల్లా విద్యార్థుల ఎంపిక

సాయి నూతన్

సిరిపంగి అఖిల్

శ్రీవేక్ సిద్ధార్థ

గార్ల, అక్టోబర్ 30: పట్టణానికి చెందిన విద్యార్థులు బాస్కెట్ బాల్ పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఖమ్మంలో ఇంటర్మీడియట్ చదువుతున్న ఉప్పరి సిద్ధార్థ ఇటీవల ఖమ్మం జిల్లాలో జరిగిన అండర్-19 విభాగంలో పాల్గొన్నాడు. మహబూబాబాద్ జిల్లాలో అండర్-13 విభాగంలో విశ్వశాంతి విద్యాలయంలో 6వ తరగతి చదువుతున్న తాళ్లూరి సాయి నూతన్, జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న సిరిపంగి అఖిల్ పాల్గొన్నారు. వీరు నవంబర్ 4న హైదరాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా సోమవారం గార్ల ఎస్సై బానోత్ వెంకన్న, పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వర్లు విద్యార్థులను అభినందించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

గార్ల, అక్టోబర్ 30: పట్టణానికి చెందిన డాక్టర్ ఎంఎస్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, సోమవారం అతడి కుటుంబాన్ని ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులు పరామర్శించారు. రూ. 30వేలు ఆర్థికసాయం అందజేశారు. ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యుల మండల అధ్యక్షుడు మాధవరావు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందిస్తున్న మాధవరావు

సర్వే పరీక్షను సమర్థవంతంగా నిర్వహించాలి

- ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లకు ఒకరోజు శిక్షణ
- మండల నోడల్ ఆఫీసర్ రాందాస్

నెల్లికుదురు, అక్టోబర్ 30: నవంబర్ 3న నిర్వహించనున్న నేషనల్ ఎడ్యుకేషన్ అచీవ్‌మెంట్ సర్వే పరీక్షను ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లు సమర్థవంతంగా నిర్వహించాలని మండల నోడల్ ఆఫీసర్ ఏ రాందాస్ అన్నారు. సోమవారం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో నెల్లికుదురులోని మోడల్ స్కూల్‌లో ఇన్విజిలేటర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల్లో సామర్థ్యాలను పరీక్షించేంకు మండల వ్యాప్తంగా 26 పాఠశాలలు ఎంపికైనట్లు తెలిపారు. ఆయా పాఠశాలల్లో నవంబర్ 3న నేషనల్ ఎడ్యుకేషన్ అచీవ్‌మెంట్ సర్వే పరీక్ష ఉంటుందన్నారు. సంబంధిత పాఠశాలల హెచ్ఎంలకు 2న మండల ఎమ్మార్సీ కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తామన్నారు. పరీక్ష ఇన్విజిలేటర్లకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించినట్లు తెలిపారు. అనంతరం సర్వే రిసోర్స్ పర్సన్ పీ లింగమూర్తి పరీక్ష నిర్వహణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ కే శ్రీనివాస్, ఇన్విజిలేటర్లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నోడల్ ఆఫీసర్ రాందాస్

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

రఘునాథపల్లి, అక్టోబర్ 30: విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన ఘటన మండల కేంద్రంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక రైల్వేస్టేషన్ వెనుకాల గల శ్రీకాశీ విశ్వనాథస్వామి ఆలయంలో నందిగామ పురుషోత్తమశర్మ పూజారిగా పనిచేస్తుంటాడు. సోమవారం పూజలు ముగించుకొని ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లాడు. కొద్దిసేపు అనంతరం ఇంట్లో నుంచి పొగలు రావడంతో గమనించిన స్థానికులు పూజారికి సమాచారం అందించాడు. పురుషోత్తమశర్మ వచ్చి చూడగా అప్పటికే బట్టలు, బియ్యం, రూ.10 నగదు కాలిపోయాయని బాధితుడు తెలిపాడు.

వృద్ధులు ఇంటివద్దే ఓటుహక్కు వినియోగించుకోవచ్చు

అదనపు కలెక్టర్ డేవిడ్

మహబూబాబాద్, అక్టోబర్ 30: పోలింగ్ కేంద్రాలకు రాలేని వృద్ధులు తమ ఇంటి వద్దే ఓటు హక్కు వినియోగించుకునేలా ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకుంటున్నట్లు అదనపు కలెక్టర్ డేవిడ్ తెలిపారు. సోమవారం ఐడీవోసీలోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా శిశు, సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 80 ఏళ్లు దాటిన, పోలింగ్ కేంద్రాలకు రాలేని వయోవృద్ధులు, విద్యాంగులకు ఓటు హక్కు వినియోగించు కోవడంపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని డోర్నకల్ నియోజకవర్గలో ఏడు మండలాలు, మహబూబాబాద్ నియోజకవర్గంలో ఐదు మండలాలు ఉన్నాయని వీటిల్లో 12,667 మంది దివ్యాంగులకు 10,385 మంది ఫారం-12డీ అందజేసినట్లు తెలిపారు. అదే విధంగా 80 ఏళ్లు దాటిన వృద్ధులు 6,304 మంది ఉండగా 4,175 మందికి -12 డీ ఫారం అందజేసినట్లు పేర్కొన్నారు. గతంలో వృద్ధులు, దివ్యాంగులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీల్‌చైర్లలో తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రస్తుతం వారం దరు ఇంటి వద్ద నుచి ఓటు వేసే అవకాశాన్ని ఎన్నికల కమిషన్ కల్పించిందన్నారు. ఓటు అత్యంత విలువైనదని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా గుర్తుంచుకొని వినియోగించుకోవాలన్నారు. సమావేశంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి వరలక్ష్మి, పశుసంవర్ధక శాఖ అధికారి సుధాకర్, జిల్లా వయోవృద్ధుల సంఘం జిల్లా అధ్యక్షుడు రుద్రాపు ముత్తయ్య, సెక్రటరీ ఉల్లి విశ్వనాథం, అధికారులు పాల్గొన్నారు.

విధులను పక్కాగా నిర్వహించాలి

స్టాటిస్టిక్స్ సర్వేలెన్స్ టీం, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలకు కేటాయించిన వీడియో గ్రాఫర్లు తమ విధులను పక్కాగా నిర్వహించాలని జడ్పీ డిప్యూటీ సీఈవో నర్మద తెలిపారు. సోమవారం ఐడీవోసీలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో స్టాటిస్టిక్స్ సర్వేలెన్స్ టీం, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలకు కేటాయించిన వీడియో గ్రాఫర్లు నిర్వహించాల్సిన విధులపై సిబ్బందికి జిల్లా అధికారితో కలిసి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అధికారిణి నర్మద శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్నికల్లో వివిధ పార్టీల ప్రతినిధులు ప్రచార కార్యక్రమాన్ని వీడియోగ్రఫీ చేసేందుకు సిబ్బంది పూర్తిస్థాయిలో శిక్షణ పొందాలన్నారు. చెక్‌పోస్టులు, సమావేశాలు, ర్యాలీలు కార్యక్రమాల నిర్వహణను పూర్తిస్థాయిలో చిత్రీకరించాలన్నారు. ప్రతి వీడియోను సంబంధిత అధికారుల పర్యవేక్షణలో భద్రపరచాలన్నారు. ఈ సందర్భంగా 13 వీడియో హ్యాండీ కం కెమెరాలను సిబ్బందికి అందజేశారు. సమావేశంలో రెవెన్యూ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.